ట్రాన్స్‌జెండర్‌ను మోసం చేసిన యువకుడిపై కేసు

మల్కాజిగిరి, అక్టోబర్ 29: ట్రాన్స్‌జెండర్‌ను ప్రేమించి.. మోసం చేసిన యువకుడిపై అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్ కథనం ప్రకారం.. కానాజీగూడకు చెందిన హరీశ్ (30) కొంతకాలంగా స్థానికంగా ఉండే ఓ ట్రాన్స్‌జెండర్ (25)తో సన్నిహితంగా ఉన్నాడు. ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. పెండ్లి విషయంలో ఆమె ఒత్తిడి చేయడంతో అతడు తప్పించుకుని తిరుగుతున్నాడు. తనను హరీశ్ మోసం చేశాడని పేర్కొంటూ ట్రాన్స్‌జెండర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

ట్రాఫిక్ పోలీసులకు.. హైడ్రా వలంటీర్ల సహకారం

సిటీబ్యూరో, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ): ట్రాఫిక్ పోలీసులకు సహకరించేందుకు హైడ్రా డీఆర్‌ఎఫ్ సిబ్బంది సిద్ధమవుతున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. గోషామహల్‌లోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో మంగళవారం నుంచి మొదటి విడతగా 50 మంది డీఆర్‌ఎఫ్ సిబ్బందికి ట్రాఫిక్ అధికారులు శిక్షణ ఇస్తున్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సంబంధించిన మెళకువలను డీఆర్‌ఎఫ్ సిబ్బంది ఈ శిక్షణలో నేర్చుకుంటున్నారు. హైడ్రా ట్రాఫిక్ వలంటీర్ల పేరిట ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో హైడ్రా వలంటీర్లు ట్రాఫిక్ పోలీసులకు తోడుగా సేవలందిస్తారని రంగనాథ్ తెలిపారు. హైడ్రా ట్రాఫిక్ వలంటీర్ పేరిట రేడియం జాకెట్లు వేసుకుని సేవలు అందించనున్నారని ఆయన వివరించారు. హైడ్రా డీఆర్‌ఎఫ్ సిబ్బంది వర్షాలు, వరదలు.. ప్రకృతి వైపరీత్యాలు లేని సమయంలో ట్రాఫిక్ పోలీసులకు సహకరించే విధంగా హైడ్రా ఈ నిర్ణయం తీసుకున్నదని, త్వరలోనే ప్రధాన కూడళ్లలో హైడ్రా వలంటీర్లు డ్యూటీలు నిర్వహిస్తారని రంగనాథ్ తెలియజేశారు.

లక్కీకి రూ. 50 వేల జరిమానా

మియాపూర్: అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాల తయారీతో పాటు హోటల్ పరిసరాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన లక్కీ రెస్టారెంట్‌పై జీహెచ్‌ఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మోహన్‌రెడ్డి, సర్కిల్ వైద్యాధికారి డాక్టర్ రవి, ఫుడ్ తనిఖీ విభాగం అధికారులు మంగళవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని బొల్లారం రూట్లో ఉన్న లక్కీ రెస్టారెంట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెస్టారెంట్ ఎదుట రహదారిపై వ్యర్థాలను వేయడంతో పాటు ఆహార పదార్థాలను తయారు చేసే కిచెన్ లోపలి పరిసరాలు అత్యంత అపరిశుభ్రంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. హోటల్ యాజమాన్యాన్ని హెచ్చరించడంతో పాటు రూ. 50 వేల జరిమానా విధించారు. కాగా, హోటల్‌లోని ఆహార పదార్థాల శాంపిళ్లను సేకరించిన అధికారులు పరీక్షల నిమిత్తం పంపారు. ఇప్పటికే రెండు దఫాలుగా హెచ్చరించినా రెస్టారెంట్ యాజమాన్యం తమ తీరు మార్చుకోలేదని అధికారులు తెలిపారు.

ఖాకీలకు కాసులు కురిపిస్తున్న దీపావళి!

అక్రమ నిల్వలపై నిఘా లోపం

నిబంధనలు పాటించని దుకాణాలపై చర్యలు నిల్

మాముళ్ల మత్తులో అధికారులు, సిబ్బంది

ప్రాణాలు పోతున్నా.. పట్టించుకోని యంత్రాంగం.!

సిటీబ్యూరో, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ): దీపావళి పండుగ వేళ.. అధికారుల నిర్లక్ష్యంతో భారీ అగ్నిప్రమాదాలు సంభవించి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఓల్డ్ సిటీలో సోమవారం జరిగిన అగ్నిప్రమాద ఘటనలో ముగ్గురు మృత్యువాత పడ్డారు. మొన్న బొగ్గులకుంటలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో పలువురు గాయపడ్డారు. ఇందుకు అధికారుల ధనదాహమే కారణమంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. నిబంధనలు పాటించకుండా పటాకుల దుకాణాలు ఏర్పాటు చేసుకోవడం, ఇండ్లల్లో పటాకులు నిల్వ చేయడం వల్లే ఊహించని ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

దీపావళి వచ్చిందంటే చాలు.. తాత్కాలిక పటాకుల దుకాణాల లైసెన్స్‌లతో పోలీసులు, ఫైర్, జీహెచ్‌ఎంసీ శాఖలకు పైసలే పైసలు. దుకాణాలు ఏర్పాటు చేయాలంటే ఆయా శాఖలకు మామూళ్లు ఇవ్వాల్సిందేనని, లేదంటే ఇబ్బందులు సృష్టించి నానాయాగి చేస్తుంటారనే నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. మామూళ్ల ముట్టడంతో జనావాసాల మధ్యనే దుకాణాలు ఏర్పాటు చేస్తున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. మొన్న బొగ్గులకుంటలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించింది. దుకాణం ఏర్పాటుకు అనుమతి ఒకచోట తీసుకొని.. మరో చోటు ఏర్పాటు చేశారు. లైసెన్స్ జారీ చేసిన అధికారులు చూసి కూడా.. చూడనట్టు వ్యవహరించారని, జనావాసల మధ్య పటాకుల దుకాణం ఏంటని స్థానికులు నిలదీశారు. దీపావళి సందర్భంగా హైదరాబాద్‌లో ఇప్పటికే 700లకు పైగా దుకాణాలు వెలిశాయి. గురువారం నాటికి అధికారికంగా, అనధికారికంగా 1500 వరకు దుకాణాలు రోడ్లపై వెలిసే అవకాశాలున్నాయి. వీటికి తోడు జనావాసాల మధ్య ఉన్న భారీ గోదాములలో పెద్ద ఎత్తున పటాకులు నిల్వ చేస్తున్నారు. ప్రమాదాలు జరిగి, ప్రాణాలు పోతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

పోలీసుల వాటే ఎక్కువ.!

దుకాణాల ఏర్పాటుకు తాత్కాలిక లైసెన్స్ తీసుకోవడం, గోదాములలో భారీగా పటాకులు నిల్వ ఉంచి.. బడా వ్యాపారుల నుంచి చిన్న చిన్న వ్యాపారుల వరకు పటాకులు విక్రయిస్తుంటారు. ఈ దుకాణాలకు తప్పనిసరిగా సంబంధిత శాఖల నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే, తాత్కాలిక లైసెన్స్ జారీ చేసేందుకు దుకాణం స్థాయిని బట్టి రూ. 5 వేల నుంచి రూ. 50 వేల వరకు అధికారులు మామూళ్లు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి ఆ జోన్‌లో ఉండే ఉన్నతాధికారుల వరకు ఈ పంపకాలు జరగుతున్నాయని, వీటికి తోడు ఫైర్, జీహెచ్‌ఎంసీల సిబ్బందికి కూడా ఎంతో కొంత ఇచ్చి వ్యాపారం చేస్తున్నారని తెలిసింది.

అక్కడక్కడ దాడులు.!

మేము ఉన్నాం.. అని చెప్పుకొనేందుకు రెండు మూడు చోట్ల నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు జనావాసాల మధ్య ఉన్న గోదాములపై దాడులు నిర్వహించారు. ఎక్కువగా సెంట్రల్ జోన్ పరిధిలోనే ఈ దాడులు జరిగాయి. ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో భారీ ఎత్తున పటాకుల గోదాములు ఉన్నా.. ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదు. మామూళ్ల మత్తులో మునిగిన సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యం.. నిర్వాహకుల ఇష్టారాజ్యంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు, ఇతర ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోతే మరిన్ని ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉన్నదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సీపీ సీవీ ఆనంద్‌కు వినతి పత్రం ఇస్తున్న ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు

నుమాయిష్ నిర్వహణకు అనుమతి ఇవ్వాలని వినతి

అబిడ్స్, అక్టోబర్ 29: నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో జనవరి ఒకటవ తేదీ నుంచి నిర్వహించనున్న అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనకు పోలీసుల నుంచి అనుమతి కోరుతూ ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు కె.నిరంజన్, కార్యదర్శి సురేందర్‌రెడ్డి, కోశాధికారి డాక్టర్ ప్రభాశంకర్, సభ్యులు ధీరజ్ జైస్వాల్ మంగళవారం కమిషనర్‌ను ఆయన కార్యాలయంలో కలిశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా జనవరి ఒకటవ తేదీ నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు నిర్వహించే నుమాయిష్ నిర్వహణకు అనుమతి ఇవ్వాలని కోరారు. అనుమతులు రాగానే ఏర్పాట్లు చేపడతామని సొసైటీ ప్రతినిధులు తెలిపారు.

ప్రాణాలు తీసిన పటాకులు

చార్మినార్, అక్టోబర్ 29: అంతా పండుగ సంబురాల్లో మునిగిపోగా.. వారింట మాత్రం ఈ దీపావళి విషాదాన్ని నింపింది. సోమవారం అర్ధరాత్రి రెయిన్ బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన అగ్నిప్రమాదంలో భార్యాభర్తలు, కూతురు మృతి చెందారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. చందానగర్ ప్రాంతానికి చెందిన మోహన్‌లాల్ (55), ఉషాబాయి (50) దంపతులు. వీరి కూతురు శ్రుతి (15). దీపావళి సందర్భంగా స్థానికంగా పటాకుల వ్యాపారం చేసేందుకు నిర్ణయించుకుని, ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పటాకులు తీసుకొచ్చారు. వాటిని ఇంటిలోనే నిల్వచేసిన మోహన్‌లాల్ కుటుంబ సభ్యులు.. ఎప్పటిలాగానే సోమవారం రాత్రి భోజనాలు ముగించుకుని నిద్రపోయారు. అర్ధరాత్రి దాటిన తరువాత పటాకులు నిల్వ ఉంచిన గదిలో కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో నిప్పురవ్వలు ఎగిసి పడ్డాయి. దీంతో ఒక్కసారిగా పటాకులు పేలుతూ.. ఆ ఇంట్లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. మంటలతో సిలిండర్ సైతం పేలిపోవడంతో ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. ఈ ఘటనలో మోహన్‌లాల్‌తో పాటు అతడి భార్య ఉషాబాయి, కూతురు శ్రుతి తీవ్ర గాయాలతో మృతి చెందారు. మరో నలుగురికి గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం యశోద ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తును చేస్తున్నట్టు రెయిన్ బజార్ పోలీసులు తెలిపారు.

హెచ్‌ఎఫ్‌సీతో కాంటినెంటల్ జట్టు

హైదరాబాద్, ఆట ప్రతినిధి: హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్ (హెచ్‌ఎఫ్‌సీ)తో ఇంటర్‌కాంటినెంటల్ హాస్పిటల్ జట్టు కట్టింది. ప్రస్తుతం జరుగుతున్న ఐఎస్‌ఎల్ సీజన్‌లో హెచ్‌ఎఫ్‌సీకి ఇంటర్ కాంటినెంటల్ అధికారిక స్పాన్సర్‌గా వ్యవహరించనుంది. మంగళవారం గచ్చిబౌలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇరు పక్షాల మధ్య భాగస్వామ్య ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా దవాఖాన డైరెక్టర్ డా. గురు ఎన్ రెడ్డి మాట్లాడుతూ.. 'ప్రతి ప్లేయర్ ఒక్కో సీజన్‌లో సగటున రెండు సార్లు గాయపడుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ కారణంగా 25 మందితో కూడిన జట్టులో 50 వరకు గాయాలు ఎదురవుతున్నాయి. గతేడాది పోల్చుకుంటే ఈసారి 50శాతం కంటే ఎక్కువ మంది ప్లేయర్లు శిక్షణ, మ్యాచ్‌ల సమయాల్లో కనీసం ఒక్కసారైన గాయపడుతున్నారు. అథ్లెట్లు పూర్తిగా కోలుకునేందుకు అత్యాధునిక రీతిలో హైడ్రోథెరపీ, రోబోటిక్ నడక శిక్షణ, స్పోర్ట్స్ మెడిసిన్ శిక్షణ పొందిన వైద్యులతో ట్రీట్‌మెంట్ అందిస్తాం'.. అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎఫ్‌సీ కోచ్‌తో పాటు ప్లేయర్లు పాల్గొన్నారు.

మోమోస్ తయారీ కేంద్రాల్లో ప్రత్యేక తనిఖీలు

110 ప్రాంతాల్లో తనిఖీ చేసిన జీహెచ్‌ఎంసీ

బంజారాహిల్స్, అక్టోబర్ 29: బంజారాహిల్స్‌లో చోటు చేసుకున్న కలుషిత మోమోస్ ఘటన నేపథ్యంలో స్ట్రీట్ ఫుడ్ నాణ్యతను పరిశీలించేందుకు జీహెచ్‌ఎంసీ ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు రంగంలోకి దిగారు. మంగళవారం జీహెచ్‌ఎంసీ పరిధిలోని పలు ప్రాంతాల్లో స్ట్రీట్ ఫుడ్ కౌంటర్లలో తనిఖీలు నిర్వహించారు. ప్రధానంగా మోమోస్ విక్రయిస్తున్న కౌంటర్లు, తయారీ కేంద్రాలపై దృష్టి పెట్టిన ఫుడ్ సేఫ్టీ అధికారులు.. అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కిచెన్‌లో వినియోగిస్తున్న దినుసులు, వాడుతున్న పిండి, ఆయిల్, చికెన్ తదితర వస్తువుల శాంపిల్స్‌ను సేకరించారు. మోమోస్ తయారు చేసి విక్రయిస్తున్న 110 సెంటర్లలో తనిఖీలు చేసిన అధికారులు.. పరిశుభ్రతను పాటించని ప్రాంతాల్లో 69 శాంపిల్స్‌ను సేకరించి స్టేట్ ల్యాబోరేటరీకి పంపించామని జీహెచ్‌ఎంసీ అదనపు కమిషనర్ (హెల్త్) పంకజ తెలిపారు. ఆహార పదార్థాల తయారీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తయారీ కేంద్రాల్లో పనిచేస్తున్న వారికి తమ సిబ్బంది అవగాహన కల్పించారని, కలుషిత ఆహారాన్ని అందిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కలుషిత మోమోస్ ఘటనలో..

పోలీసుల అదుపులో ఆరుగురు నిందితులు

అపరిశుభ్ర వాతావరణం.. కలుషిత పదార్థాలతో మోమోస్ తయారు చేసి.. ఓ మహిళ మృతికి కారణం కావడంతో పాటు సుమారు 50 మంది అస్వస్థతకు గురైన ఘటనలో ఆరుగురు నిందితులను బంజారాహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ నెల 25న బంజారాహిల్స్ రోడ్ నం. 10లోని సింగాడకుంట, రోడ్ నం. 14లోని నందినగర్‌లో మోమోస్ స్టాల్ వద్ద మోమోస్ తిన్న రేష్మా బేగం (31) అనే మహిళ మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 50 మంది తీవ్ర అస్వస్థతకు గురై.. వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందారు. కాగా, రేష్మా బేగం మృతికి మోమోస్ తయారీ దారులే కారణమని ఆమె సోదరుడు ఫరూక్ హుస్సేన్ ఇచ్చిన ఫిర్యాదుతో బంజారాహిల్స్ పోలీసులు అర్మాన్, సాజిద్ హుస్సేన్, షారూఖ్, ఇతరులపై కేసు నమోదు చేశారు. వీరంతా మూడున్నరేండ్ల కిందట బీహార్ నుంచి వచ్చి చింతల్‌బస్తీలో ఉంటున్నారని, అక్కడే మోమోస్ తయారు చేసి వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. గత శుక్రవారం కూడా సింగాడకుంట, నందినగర్‌తో పాటు ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్లపై మోమోస్ విక్రయించినట్లు బాధితులు వెల్లడించారు. శనివారం కలుషిత మోమోస్ తిని పలువురు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న నిందితులు తయారీ కేంద్రంతో ఎలాంటి ఆధారాలు దొరకకుండా శుభ్రం చేసినట్లు పోలీసులు గుర్తించారు. వారు వినియోగించే పదార్థాలు, సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. చికెన్.. కిరాణా సామగ్రి ఎక్కడ తెచ్చారనే అంశంపై పోలీసుల విచారణ చేపట్టారు. నందినగర్ ప్రాంతంలో సుమారు 15 మంది అస్వస్థతకు కారణమైన ఘటనలో బంజారాహిల్స్ పోలీసులు ఫరూక్, రజాక్, మొకరం అనే వ్యక్తులపై కేసు నమోదు చేసి, వారిని కూడా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

నిరాశ్రయులపై సిటీ పోలీస్ ఫోకస్!

మతిస్థిమితం లేని వారితో మతపరమైన సమస్యలు.!

స్వచ్ఛంద సంస్థలు, ఆయా ప్రభుత్వ శాఖల అధికారులతో

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సమన్వయ సమావేశం

సిటీబ్యూరో, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ): నగరంలో ఆశ్రయం లేని వ్యక్తులు, రోడ్లపైనే నివాసముండే నిరాశ్రయులు.. అందులో మానసిక స్థితి సరిగా లేని వారు మత పరమైన ప్రదేశాలకు వెళ్తున్నారని, వీరు కొన్ని సందర్భాలలో చేసే పనులతో శాంతి భద్రతలకు ఆటంకం కలిగేందుకు అవకాశాలున్నాయని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఈ సమస్య పరిష్కరిస్తూ, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆశ్రమాలు నిర్వహించే స్వచ్ఛంద సంస్థలు, ఆయా శాఖ అధికారులతో మంగళవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అందరి అభిప్రాయాలు, సలహాలు, సూచనలు తీసుకున్నట్లు సీపీ తెలిపారు. ఈ సందర్భంగా చర్చించిన విషయాలను వివరించారు. వీధి నివాసులు, రోడ్ల పక్కనే నివాసముండే వారు, నిరాశ్రయులైన వారు, మతిస్థిమితం లేని వారితో పాటు ర్యాగ్ పికర్స్, తాగుబోతులను గుర్తించి, వారికి తక్షణమే ఆశ్రయం కల్పిస్తూ, వారి శ్రేయస్సు కోసం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య, మానసిక ఆరోగ్య సేవలను క్రమబద్ధీకరిస్తూ, వారిలో నేరాలు చేసేవారుంటే వాటిని కట్టడి చేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న ప్రార్థనా మందిరాలు, మతాలకు సంబంధించిన ప్రదేశాలను గుర్తించి వాటికి జియో ట్యాగింగ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తూ.. సెక్టార్ ఎస్సైలు ఏరియాలో ఉన్న కమిటీ సభ్యులతో సత్సంబంధాలు కలిగి ఉంటూ ప్రార్థనా మందిరాల వద్ద సీసీ టీవీలు, ప్రహరీలు, గేట్లు లాక్ సిస్టమ్స్ సరిగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనుమానాస్పదంగా మతిస్థిమితం లేనివారు కనిపిస్తే.. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. అలాంటి వారిని దవాఖానలకు, షెల్టర్ హోమ్స్‌కు తరలించాలని సూచించారు. నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఈ సమావేశంలో చర్చించిన అంశాలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని నిర్ణయించినట్లు సీపీ వెల్లడించారు. ఈ సమావేశంలో జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా, నగర అదనపు సీపీ విక్రమ్ సింగ్ మాన్, నగర ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఐజీ కమలాసన్‌రెడ్డి, జైళ్ల శాఖ ఐజీ మురళీబాబు, సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ రమాదేవితో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో సీపీ సీవీ ఆనంద్, ఇతర అధికారులు

కేపీహెచ్‌బీ కాలనీలో డబుల్ బెడ్రూం మోసం

16 మంది నుంచి డబ్బులు వసూలు

పోలీసులను ఆశ్రయించిన బాధితులు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 29: గవర్నమెంట్ ఆఫీస్‌లో తనకు పెద్ద సార్లతో పరిచయం ఉంది. మీరు రూ.2 లక్షలు ఇస్తే డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయిస్తారు.. అంటూ మాయమాటలు చెప్పిన ఓ వ్యక్తి 16 మంది బాధితుల నుంచి డబ్బులు వసూలు చేశాడు. బాధితులకు నకిలీ అలాట్‌మెంట్ లెటర్లు, తాళం చెవులను సైతం ఇచ్చి.. వసూలు చేసిన డబ్బుతో పరారయ్యాడు. ఈ ఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాధితులు, పోలీసుల కథనం ప్రకారం.. ఓల్డ్ బోయిన్‌పల్లికి చెందిన టి.రామలక్ష్మికి అల్వాల్‌లో నివసించే ఓ వ్యక్తి ద్వారా వేణుగోపాల్ దాస్, స్నేహ రామ్మూర్తి దంపతులు పరిచయమయ్యారు. వేణుగోపాల్ దాస్.. తాను గవర్నమెంట్ ఆఫీసుల్లో పనులు చేయిస్తుంటానని, మున్సిపల్ ఆఫీసుల్లో పెద్ద సార్లు తనకు తెలుసునని నమ్మించాడు. తనకు రూ. రెండు లక్షలు ఇస్తే డబుల్ బెడ్రూం ఇల్లు ఇప్పిస్తానని రామలక్ష్మికి మాయ మాటలు చెప్పాడు. వేణుగోపాల్ దాస్ కుటుంబ సభ్యులు మాటలను నమ్మిన రామలక్ష్మి.. కేపీహెచ్‌బీ కాలనీలో తనకు పరిచయమున్న మరో 13 మందికి ఈ విషయం చెప్పింది. తాను మూడు ఫ్లాట్లను కొనుగోలు చేస్తూ.. మరో 13 మంది 13 ఫ్లాట్లు కొనుగోలు చేసేందుకు వేణుగోపాల్ దాస్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. నమ్మకం కలిగించేందుకు 13 మందిని గండి మైసమ్మ సమీపంలోని డబుల్ బెడ్రూం ఇండ్ల వద్దకు తీసుకెళ్లాడు. మొత్తం 16 డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపు కోసం ఒక్కొక్కరి వద్ద రూ.1,70,000 నగదు తీసుకున్నాడు. వారిలో కొందరు రూ.2.50 లక్షల వరకు చెల్లించారు. వారంతా వేణుగోపాల్‌దాస్‌కు, అతడి భార్య స్నేహ రామ్మూర్తి, బావమరిది రాహుల్ రామ్మూర్తికి గూగుల్ పే, ఫోన్ పే, నగదు, బ్యాంకు చెక్కుల ద్వారా డబ్బును చెల్లించారు. అతడు గండి మైసమ్మలో చూపించిన డబుల్ బెడ్రూమ్‌లకు సంబంధించిన ఇంటి నంబర్లతో నకిలీ అలాట్‌మెంట్ సర్టిఫికెట్లు, తాళం చెవులను డబ్బులు చెల్లించిన వారికి అప్పగించారు. ఆ తర్వాత కొద్ది రోజులకు బాధితులంతా డబుల్ బెడ్రూం ఇండ్లకు వెళ్లి చూడగా.. ఆ ఇండ్లలో అసలైన లబ్ధిదారులు కనిపించారు. మోసపోయామని తెలుసుకున్న బాధితులు.. అతడి ఆచూకీ కోసం అల్వాల్ వెంకటాపురంలో ఉన్న నివాసానికి వెళ్లారు. డబుల్ బెడ్రూం ఇండ్లపై ప్రశ్నించడంతో వారిపైనే కేసు పెట్టాడు. మరికొద్ది రోజులకు వెళ్లి చూడగా.. అతడు ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోయాడు. భార్య, బావమరిది కూడా అందుబాటులోకి రాలేదు. ఫోన్లు స్విచ్ఛాఫ్ రావడంతో మోసపోయామని తెలుసుకున్న బాధితులంతా కేపీహెచ్‌బీ కాలనీ పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్‌లో నకిలీ అలాట్‌మెంట్ లెటర్స్, తాళం చెవులతో బాధితులు

త్వరలో తెలంగాణ బ్యాడ్మింటన్ టోర్నీ

హైదరాబాద్, ఆట ప్రతినిధి: మేడ్చల్– మల్కాజిగిరి బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 14 నుంచి 16వ తేదీ వరకు తెలంగాణ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ జరుగనున్నది. నాగోల్‌లోని ఆర్3 (ఎస్ జోన్) బ్యాడ్మింటన్ అకాడమీలో టోర్నీ జరుగుతుందని అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్తా, జనరల్ సెక్రెటరీ భాస్కర్, కోశాధికారి వికాస్ హర్షయాదవ్, టోర్నీ ఆర్గనైజర్ రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గెలిచిన ప్లేయర్లకు నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న ప్లేయర్లు నవంబర్ 11వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు. టోర్నీలో పోటీ పడాలనుకునే వారు 98499 09992లో సంప్రదించాలన్నారు. చాంపియన్‌షిప్ ప్రారంభ కార్యక్రమానికి చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ ముఖ్య అతిథిగా హాజరవుతారని నిర్వాహకులు పేర్కొన్నారు.

అనారోగ్యంతో జిరాఫీ మృతి

చార్మినార్, అక్టోబర్ 29: జూ పార్క్‌లో జిరాఫీ మృతి చెందినట్లు జూ ఉన్నతాధికారులు తెలిపారు. జంతుజాలంలో అత్యంత ఎత్తయిన జంతువుగా గుర్తించబడిన జిరాఫీ సునామి బసంత్ (20) వృద్ధాప్య రుగ్మతులతో గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్నట్లు జూ పార్క్ వెటర్నరీ వైద్యులు డాక్టర్ హకీం తెలిపారు. జంతుమార్పిడి పోగ్రాంలో భాగంగా న్యూ ఢిల్లీలోని జూ పార్క్ నుంచి నగరంలోని నెహ్రూ జూ పార్క్‌కు 2009లో చేరింది. గత రెండేండ్లుగా బసంత్ అర్థరైటీస్‌తో బాధపడుతున్నట్లు గుర్తించామని డాక్టర్ తెలిపారు. జూలో బసంత్‌కు ప్రత్యేక పద్ధతుల ద్వారా చికిత్స అందించినట్టు వెల్లడించిన ఆయన.. బసంత్ సోమవారం రాత్రి 11.45 నిమిషాలకు అనారోగ్య సమస్యలు అధికమవడంతో మృతి చెందినట్లు తెలిపారు. బసంత్‌కు పోస్ట్‌మార్టం నిర్వహణ కోసం లాకోన్స్ నుంచి వచ్చిన శాస్త్రవేత్తలతో పాటు రాజేంద్రనగర్‌లోని పశు విశ్వవిద్యాలయ వైద్యాధికారులు, వీబీఆర్‌ఐ వైద్యులు పోస్ట్‌మార్టంలో పాల్గొన్నారని తెలిపారు. మరో జిరాఫీ జూలో సందర్శకులను అలరించనున్నదని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-332542

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335088

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-334825

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 6/11 కాశీ, 16/11 కామాఖ్య, 25/11 రామేశ్వరం బస్సు, 11/12 కర్ణాటక, 21/2 కాశీ యాత్ర @ 9908844377. NT-336740

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 9666607146. NT-338784

★నాగార్జున సాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం. రూ. 8,990/-, DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 500 గ్రా. సిల్వర్ ఫ్రీ. ఫోన్: 9014297729. NT-339360

★శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బీబీనగర్ టౌన్, AIMSకు అతి సమీపంలో, HMDA & RERA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు కలవు. గే||క||, ఆల్ డె||, స్పాట్ రిజి||, బ్యాంక్ లోన్, ఫ్రీ సైట్ విజిట్. Ph: 9912357546. NT-336726

FLAT FOR SALE

★Kukatpally Prgt Ngr Hi-Rise 36 Floors 2BHK Flats 53L, 3 BHK 69L. ECIL Kapra indp house Gated G+2 120 Sq.yds. RS. 1.75 Cr. Rents 40K. Chegunta Plots Rs. 24L, Narketpally Plot 100 yds. 6L, Janagam Yerragollaphad 605 yds. Farm Land Rs. 4L. Narayankhed Kangti 605 yds. 6L. Cont: 9059163247. NT-332541

WANTED

jobs Apply Now!

★రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. శాలరీ + కమీషన్, ఫ్రీ ట్రైనింగ్ (Freshers Only): 9391184511. NT-339356

★ప్రైవేట్ ఆఫీసులలో, షాపింగ్ మాల్స్‌లలో, వివిధ సంస్థలు మరియు కంపెనీలలో పని చేయుటకు కనీసం టెన్త్/ఇంటర్/ఏదైనా డిగ్రీ (పాస్/ఫెయిల్) అయిన ఆసక్తిగల అభ్యర్థులు (M/F) కావలెను. Cell: 9100479493. NT-335099

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 10K to 15K మరియు టీం లీడర్స్ శాలరీ 50 వేల వరకు. ఇన్సెంటివ్+ అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-339359

CHANGE OF NAME

★I, GOLCONDA SEKHAR, S/o. Golconda Narsimhachary, R/o. H.No. 22-6/A, Vivekananda Nagar, Dilsukh nagar, Hyderabad, TG. have Changed My Name from GOLCONDA SEKHAR to GOLCONDA SHEKHAR. NT-339371

★I, MUNAKALA RAMBABU, S/o. Munakala Venkata Naga Raju, R/o. Plot No. 378, Flat No. 01, Hemakunj Apts., East Kakatiya Nagar, Neredmet, Malkajgiri, M-M.Dist. has Changed My Name from MUNAKALA RAMBABU to MUNAKALA JOSHUA for all purpose. NT-Par

★I, B.SANJEEVA REDDY, S/o. Bekkari Ram Reddy, R/o. H.No. 6-84/2, SLNS Colony, Balapur X Road, Meerpet (V), Balapur (M), R.R. Dist., T.S. My Wife correct Name is BEKKARI KOUSALYA as per Aadhar Card & Pan Card. In My Service Records My Wife Name is wrongly Recorded as KAUSALIYA. Both Names are one and the same person only. NT-339372

★I, JAKKIREDDY SANJEEVA REDDY, R/o. Villa No. 02, Eden Garden, Golden Mile Rd., Kokapet, Gandipet, R.R-075, TS. Changed My Child Name from JAKKIREDDY VENKATA ISHAN ABHINAV REDDY to JAKKIREDDY ISHAN ABHINAV REDDY. NT-334527

CHANGE OF NAME

★I, JAKKIREDDY SANJEEVA REDDY, R/o. Villa No. 02, Eden Garden, Golden Mile Rd., Kokapet, Gandipet, R.R-075, TS. Changed My Child Name from JAKKIREDDY VENKATA AADHYA to JAKKIREDDY AADHYA. NT-334527

★I, CHANDAN PRAVINCHANDRA KARANI, W/o. Pravinchandra Meghji Karani, R/o. 3-4-310/172, Kachiguda, Himayathnagar, Hyd., TS-027. Changed My Name as CHANDANBEN PRAVINCHANDRA KARANI, W/o. Pravinchandra Meghji Karani. NT-334527

★I, HAMEEDA BANU, W/o. Shafiuddin Md., R/o. 8-4-157, Old Bowenpally, Near Bus Stop. My Name has Change from HAMEEDA BANU to AMIDA BEGUM, W/o. Shafiuddin Md. NT-332545

★I, ASAMANI VENKATA LAKSHMI, R/o. Flat No. 305, # 3-8-13/21/1, SV Srinivasam Apartments, Nehru Nagar, Ramanthapur, Hyderabad-13, Telangana. Changed My Surname as THIRTHALA VENKATA LAKSHMI, W/o. Asamani Ramakrishna for all future purpose. NT-335187

★I, BOYA AMARAMMA, My Son Name is BOYA SRINIVAS, R/o. H.No. 13-1-40, Babbuguda Village, Motinagar, Balanagar, Medchal-Malkajgiri Dist., TS-500 018. I declared that My Name was wrongly mentioned in My Son S.S.C. Memo as BOYA AMRUT AMMA, that My correct Name is BOYA AMARAMMA. NT-334850

★I, NAGEENA MOHAMMAD, W/o. Asif Ali Mohammad, R/o. F.No. 105, SVS Ajitha Towers, Rd. No. 4/1, Haripuri Colony, Saroor Nagar-500 035, have Changed My Name to SHEIK NAGINABANU for all purposes. NT-12281

LOST

★I, ARELLEE KARTHIK, S/o. Arellee Jayashankar, R/o. Plot No. 62, Brundavan Colony, RBM Hospital, Boduppal, Medchal-Malkajgiri Dist., TG. Lost My Original Passport No: P5332816 while travelling from Medipally to Boduppal. If found, please Contact: 9550335057. NT-335188

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205